RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 46 | శుక్రవారం 12 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం.! క్లారిటీ ఇచ్చిన కేసీ వేణుగోపాల్

కాంగ్రెస్ పార్టీతో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విలీనం కానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, అవి కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది.


2



## మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ.. రాజ్యసభకు ప్రకాశ్ చిక్ బరైక్ రాజీనామా

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ రోజు (గురువారం) ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది.

2



2

## ఒమన్ తీరాన చమురు నౌకలో పొగలు.. 20 మంది భారత నావికులు సురక్షితం!




### ఖమ్మం రైతాంగానికి

# శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం

- అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తాం
- సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం
- సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు
- వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..



ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు.

### పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు

# కార్యాలయాలు ఎందుకు?



మీనాక్షి నటరాజన్ పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం

ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచింది

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు

2

### గోదావరి పుష్కరాల కోసం

# ప్రత్యేక ప్రణాళికతో వెళ్తున్నాం



2

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.



2

## ముదురుతున్న 'టీఆర్ఎస్' టైటిల్ వార్.. రంగంలోకి మరో పార్టీ

### 20 ఏళ్లుగా నాకు ఎలాంటి జ్వరం, దగ్గు,


# బిపి రాలేదు: బండి

హైదరాబాద్:

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి వచ్చిందని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యానని అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా తనకు ఎలాంటి జ్వరం, దగ్గు, బిపి రాలేదని, తనకు ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తి అని తనకేమీ కాదని భరోసాగా ఉన్నారని తెలియజేశారు. హైదరాబాద్‌లో పాలు తాగి ఆస్పత్రి పాలయ్యానని, ఎలాంటి వ్యాధులు లేవు..తప్పెవరిదంటే.. తనదేనని అన్నారు. రైతులు కోటీశ్వరులవడమేమో కానీ.. ధాన్యమే కొనే పరిస్థితి లేదని, రోగానికి కారకులం మనమేనని.. నివారణ చేసేది కూడా మనమేనని బండిసంజయ్ పేర్కొన్నారు.




2 లో..



## ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలకు అంతరాయం

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం

అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తాం

సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం

సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు

వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.



ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు – పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం.! క్లారిటీ ఇచ్చిన కేసీ వేణుగోపాల్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీతో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విలీనం కానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, అవి కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశం సాగింది. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై మీడియాతో కేసీ వేణుగోపాల్ మాట్లాడారు. దేశ రాజకీయాల్లో ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల పొత్తులు వంటి అంశాలు వేరని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. పార్టీల విలీనం గురించి జరుగుతున్న ప్రచారం మాత్రం వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలను నమ్మొద్దని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్, టీఎంసీ పార్టీల మధ్య విలీనానికి సంబంధించి ఎలాంటి చర్చలు జరగట్లేదని, అలాంటి ప్రతిపాదనలు కూడా లేవని కేసీ వేణుగోపాల్ స్పష్టత ఇచ్చారు. దీంతో కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందన్న ప్రచారానికి తెరపడినట్లైంది.

## మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ.. రాజ్యసభకు ప్రకాశ్ చిక్ బరైక్ రాజీనామా

కోల్‌కతా, అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ రోజు (గురువారం) ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్లు సమాచారం.

## ఒమన్ తీరాన చమురు నౌకలో పొగలు.. 20 మంది భారత నావికులు సురక్షితం!

కోల్‌కతా, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియా సముద్ర జలాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఒమన్ తీరంలో మరో వాణిజ్య నౌక ప్రమాదానికి గురైంది. గురువారం (జూన్ 11) ఒమన్ తీరానికి సమీపంలో ప్రయాణిస్తున్న 'ఎంటీ జల్‌వీర్' అనే చమురు నౌకలోని ఇంజిన్ రూమ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, భారీగా పొగలు వ్యాపించాయి. అయితే, ఈ నౌకలో ఉన్న 20 మంది భారతీయ నావికులు (సిబ్బంది) అందరూ క్షేమంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు ప్రకటించాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. ఎంటీ జల్‌వీర్ నౌక ఒమన్ తీరంలో ప్రయాణిస్తుండగా దాని ఇంజిన్ రూమ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో నౌక నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. బ్రిటిష్ సముద్ర నిఘా సంస్థ ఖఖమీూ కూడా ఒమన్ దేశపు రేవు పట్టణమైన 'సొహార్' కు ఈశాన్యంగా 21 నాటికల్ మైళ్ల దూరంలో ఒక ట్యాంకర్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు నివేదించింది. ప్రస్తుతానికి ఈ ప్రమాదం వల్ల ఎలాంటి పర్యావరణ నష్టం (ఆయిల్ లీకేజీ వంటివి) వాటిల్లలేదని సమాచారం.

## పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?

మీనాక్షి నటరాజన్ పిటిషన్ తిరస్కరించడం

వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం

ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచింది

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిం దన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ. 17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ. 10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ. 70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో వెళ్తున్నాం

మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రీయల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ముదురుతున్న 'టీఆర్ఎస్' టైటిల్ వార్.. రంగంలోకి మరో పార్టీ

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' (ఏ=వా) పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి (దీ=వా) కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'ఏ=వా' అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'ఏ=వా' పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'ఏ=వా' పేరుతో నమోదైన



మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా 'ఏ=వా' పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలకు అంతరాయం

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఎల్ నినో ప్రభావంతో దక్షిణ తెలంగాణలో రుతుపవనాలు నిలిచిపోతాయి. తెలంగాణలోని మిగిలిన 70 శాతం ప్రాంతంలో వేసవి తాపం దీర్ఘకాలం కొనసాగి, రుతుపవనాలు ఆలస్యంగా వచ్చే అవకాశం ఉంది. ఉత్తర, తూర్పు తెలంగాణలోని కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 43లీ సెల్సియస్ దాటుతాయి. హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు మళ్లీ 40లీ సెల్సియస్ వరకు చేరతాయి. ఒకే ఒక శుభవార్త ఏమిటంటే, రుతుపవనాలు నిలిచిపోయినప్పటికీ, అధిక వేడి కారణంగా రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యంగా తెలంగాణ దక్షిణ, పశ్చిమ, తూర్పు ప్రాంతాలలో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయి. ఉత్తర తెలంగాణలో జూన్ 17 నుంచి18 వరకు అధిక వేడి, వడగాలులు కొనసాగుతాయి. ఆ తర్వాత అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయి. విపరీతమైన వేడి కారణంగానేమో జూన్ నెలలోనే అసాధారణంగా రాత్రికి రాత్రే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో వర్షాలు కురిశాయి. పలు ప్రాంతాల్లో 90–110 మిల్లీమీటర్ల వర్షపాతం, మరీ ముఖ్యంగా గుణదలలో ఆశ్చర్యకరంగా 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## మాతో ఉంటారా.. అభిషేక్‌తో ఉంటారా.. మమతకు కల్యాణ్ బెనర్జీ అల్టిమేటం..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇప్పటికే తీవ్ర అంతర్గత విభేదాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ (ఏవీజ)లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. టీఎంసీ సీనియర్ నేత, ఎంపీ కల్యాణ్ బెనర్జీ పార్టీ అధినేత మమతా బెనర్జీకి నేరుగా అల్టిమేటం జారీ చేశారు. మమత మేనల్లుడు, టీఎంసీ కీలక నేత అభిషేక్‌పై తాజాగా తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. 'నేను మమత దీదీ వెంటే ఉన్నాను. కానీ, ఆమె ఎవరి పక్షంలో ఉన్నారో తేల్చుకోవాలి. మమత మాతో ఉంటారా.. లేక అభిషేక్‌తో ఉంటారా' అని కల్యాణ్ ప్రశ్నించారు. సంతకాల ఫోర్జరీ కేసులో చివరి నిమిషంలో తనను న్యాయవాదిగా తొలగించి అభిషేక్ అవమానించారని కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అభిషేక్‌కు సీనియర్ లీడర్లను గౌరవించడం రాదని, అహంకారంతో తనను తాను కింగ్‌లా భావించుకోవడం వల్లే పార్టీ ధ్వంసమవుతోందని కల్యాణ్ పేర్కొన్నార. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో టీఎంసీకి కష్టాలు మొదలయ్యాయి. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడి వెళ్లిపోయారు. ముఖ్యంగా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై చాలా కాలంగా ఉన్న అసంతృప్తిని పార్టీ నేతలు బహిరంగంగా వెళ్లగక్కుతున్నారు. తాజాగా, టీఎంసీ రాజ్యసభ ఎంపీ ప్రకాశ్ బైరక్ కూడా రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజ్యసభకు రాజీనామా చేసిన మూడో టీఎంసీ ఎంపీగా ప్రకాశ్ బైరక్ నిలిచారు. దీంతో ఎగువ సభలో తృణమూల్ ఎంపీల బలం పదికి తగ్గింది.



# యాదాద్రి భువనగిరి జిల్లా టీపీసీసీ ఆధ్వర్యంలో లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.

పాల్గొన్న బీర్ల అయిలయ్య,చామల కిరణ్ కుమార్,సచిన్ సావంత్ గార్లు.








యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (రా×=) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం, అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాలపై దీూాలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మరియు తెలంగాణ ఇన్‌చార్జి సచిన్ సావంత్, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా దీూాలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు, దీూాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రతి కుటుంబానికి సమాచారం చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, దీూాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నాయకులు నివృత్తి చేసి, కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు.

# సర్ పేరుతో ఓటర్ల హక్కులను హరించొద్దు

**– ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు**

**– అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమిస్తుంది**







**– సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే చర్యలు అంగీకరించబోం**



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :11( అన్వేషనేత్ర ):**

సర్ పేరుతో ఓటర్ల హక్కులను హరించవద్దని ఎం ఎల్ సి బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం పట్టణంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో బూత్ లెవల్ ఏజెంట్ల కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సర్ వలన పేదలు, కార్మికులు, గ్రామీణ ప్రాంత ప్రజలు అవసరమైన పత్రాలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అయితే వారి ఓటు హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ కు ఉందన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, అంతటి గొప్ప ఆయుధాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ హరించరాన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే చర్యలు అంగీకరించబోమని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ సర్ ప్రక్రియను పర్యవేక్షిస్తుందని. ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తుందన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి జానయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, నాయకులు తండు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొండ గ్రామంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనుల పరిశీలన

## త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశం



**నల్లగొండ, జూన్ 11 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఆర్ఎస్) నిర్మాణ పనులను తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు గురువారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుంటూ, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత స్థాయి విద్యా వసతులు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నగర స్థాయి విద్య, వసతి, క్రీడా మరియు సాంకేతిక సదుపాయాలను ఒకే చోట అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి ఈ విద్యాసంస్థ మంజూరు కావడం స్థానిక ప్రజలకు ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు వేగంగా మంజూరవుతున్నాయని తెలిపారు. పాఠశాల నిర్మాణ పనులు ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగేందుకు తాను నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ పర్యవేక్షిస్తున్నానని ఎమ్మెల్యే సామేలు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక విద్యా ప్రాంగణంగా ఈ సంస్థను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, క్రీడా మైదానాలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి, విద్యా రంగ పురోగతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే సామేలు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అభివృద్ధి ఫలితం ప్రజలకు చేరేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.










RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మానసిక వికలాంగుల సంక్షేమంపై చిన్నచూపు



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లో మానసిక, మేధో వికలాంగుల సంరక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్న వేలాది కుటుంబాలు ప్రతిరోజూ ఒక బాధాకరమైన ప్రశ్నతో జీవిస్తున్నాయి. మా తర్వాత మా పిల్లలను ఎవరు చూసుకుంటారు? వృద్ధాప్యంలోకి అడుగుపెడుతున్న తల్లిదండ్రులు, అలసిపోయిన సంరక్షకుల కోసం ప్రత్యేక నివాస గృహాలు, కమ్యూనిటీ ఆధారిత సంరక్షణ కేంద్రాలు లేకపోవడం ఒక తీవ్రమైన సామాజిక సంక్షేమ సమస్యగా మారింది. ప్రభుత్వాలు వికలాంగుల పింఛన్లు, కొన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ, తీవ్రమైన మానసిక మేధో వికలాంగుల జీవితాంత సంరక్షణ అవసరాలను తీర్చడానికి అవి సరిపోవడం లేదని కుటుంబాలు వాపోతున్నాయి. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని కర్లగట్ట గ్రామానికి చెందిన విజయ్ కుమార్ (చిన్నకుట్టి) పరిస్థితి వేలాది కుటుంబాల వేదనకు ప్రతిబింబంగా నిలుస్తోంది. చిన్నప్పటి నుంచి మానసిక వికలాంగుడు విజయ్ కుమార్ తల్లిదండ్రుల సహాయం లేక ప్రభుత్వ పింఛన్‌పైనే జీవనం సాగిస్తున్నాడు. అతని అన్న వెంకటేశు తన జీవితాన్నే తమ్ముడి సంరక్షణకు అంకితం అయ్యారు. ప్రతిరోజూ ఎక్కడో తిరుగుతున్న తమ్ముడిని వెతికి పట్టుకుని స్నానం చేయించడం, భోజనం పెట్టడం, రాత్రికి సురక్షితంగా ఇంటికి తీసుకురావడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అతని భద్రత కోసం సమీప గ్రామాల్లో తాత్కాలిక ఆశ్రయాలను కూడా ఏర్పాటు చేశారు. వెంకటేష్ సేవాభావం ప్రశంసనీయం అయినప్పటికీ, కుటుంబాలు తగిన సంస్థాగత మద్దతు లేకుండా ఎంతటి భారాన్ని మోస్తున్నాయో ఈ ఉదాహరణ స్పష్టంగా తెలియజేస్తోంది. అనంతపురం జిల్లా కుందుర్పి ప్రాంతంలో మానసిక వికలాంగత కలిగిన ఒక బాలిక వీధుల్లో అసురక్షిత పరిస్థితుల్లో తిరుగుతూ వేధింపులు, లైంగిక దాడులకు, దోపిడీకి గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటువంటి సంఘటనలు మానసిక వికలాంగుల కోసం సురక్షిత నివాస కేంద్రాలు, బలమైన సామాజిక రక్షణ వ్యవస్థల అత్యవసర అవసరాన్ని చాటుతున్నాయి. వికలాంగుల హక్కుల కోసం పనిచేస్తున్న సంస్థల ప్రకారం, ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, మేధో వికలాంగతలు, తీవ్రమైన మానసిక సమస్యలతో కోట్లాది భారతీయులు జీవిస్తున్నారు. ప్రతి వికలాంగుడి వెనుక భావోద్వేగ, శారీరక, ఆర్థిక భారాలతో పోరాడుతున్న ఒక కుటుంబం ఉంది. సంరక్షకులు రోజంతా పర్యవేక్షణ, వైద్య సేవల సమన్వయం, భద్రత, ప్రవర్తనా సమస్యల నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తిస్తూ తీవ్ర ఒత్తిడి, సామాజిక ఒంటరితనం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలోకి వెళ్లేకొద్దీ ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. అరవై, డెబ్బై ఏళ్ల వయస్సులో ఉన్న అనేక మంది సంరక్షకులు తమ తర్వాత తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని నిరంతరం ఆందోళన చెందుతున్నారు. వారి దృష్టిలో ఇది కేవలం సంక్షేమ సమస్య కాదు; వారి గౌరవం, భద్రత, భవిష్యత్తుకు సంబంధించిన అంశం. భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో విజయవంతమైన నమూనాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. కేరళలో ఏర్పాటు చేసిన రెస్పైట్ హోమ్స్ వికలాంగులను తాత్కాలికంగా ఆశ్రయించి, సంరక్షకులకు అత్యవసర పరిస్థితుల్లో లేదా విశ్రాంతి కోసం కొంత సమయం కల్పిస్తున్నాయి. పుణెలోని నవక్షితిజ్, మహారాష్ట్రలోని ఆధార్ స్పెషల్ హోమ్ వంటి సంస్థలు మేధో వికలాంగులకు దీర్ఘకాలిక నివాస సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, సమాజంలో భాగస్వామ్య జీవన అవకాశాలను కల్పిస్తున్నాయి.హైదరాబాద్‌లో కూడా ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తుల కోసం సమూహ నివాస కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. జాతీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఘరౌండా పథకం మేధో అభివృద్ధి వికలాంగులకు జీవితాంత ఆశ్రయం, సంరక్షణ అందించడానికి ఉద్దేశించబడింది. అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయని కార్యకర్తలు పేర్కొంటున్నారు. అందువల్ల తల్లిదండ్రులు, సంరక్షకులు, వికలాంగుల హక్కుల సంఘాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలను ప్రతి జిల్లాలో ప్రత్యేక నివాస గృహాలు, థెరప్యూటిక్ గ్రామాలు, రెస్పైట్ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. ఈ కేంద్రాల్లో సురక్షిత నివాసం, వైద్య సేవలు, కౌన్సెలింగ్, పునరావాసం, వృత్తి శిక్షణ, వినోద కార్యక్రమాలతో పాటు నిపుణుల పర్యవేక్షణ అందించాల్సిన అవసరం ఉంది. సామాజిక కార్యకర్తలు బి. రామకృష్ణంరాజు, ప్రొఫెసర్ జి. వెంకట శివారెడ్డి, మాజీ డిజిపి సి. అంజనేయరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లం, డి. చక్రపాణి ఐఎఎస్ తదితరులు ప్రభుత్వాలు రహదారులు, భవనాలు, ఇతర మౌలిక వసతులపై భారీగా పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, తమ హక్కుల కోసం స్వయంగా గొంతెత్తలేని అత్యంత బలహీన వర్గాలపట్ల కూడా సమాన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. వారి డిమాండ్ స్పష్టమైనది, అత్యవసరమైనది – మానసిక, మేధో వికలాంగులకు జీవితాంత గౌరవం, భద్రత, సంరక్షణను అందించే ప్రత్యేక కమ్యూనిటీ గృహాలు, రెస్పైట్ కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఒక వృద్ధ తల్లిదండ్రులు హృదయ విదారకంగా అడిగిన ప్రశ్నే ఈ ఉద్యమానికి మూలం: మా జీవితమంతా మా పిల్లలను చూసుకున్నాం. కానీ మేము లేనప్పుడు వారిని ఎవరు చూసుకుంటారు? గత ఐదు సంవత్సరాలుగా మనోబంధు ఫౌండేషన్ సంచారంగా తిరుగుతున్న మానసిక వికలాంగులకు స్వస్థత చేకూరడానికి నిర్విఘ్నంగా పని చేస్తున్నది. ప్రభుత్వం సత్వరమే ప్రత్యేక షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేయాలి.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్ట్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్‌ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ''ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి.'' అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్‌ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి.'' అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాల పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :11 (అన్వేషనేత్రం ):**

మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వి సి హాల్ నందు ఉపాధి హామీ పథకం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేయుత పెన్షన్లలో ఫేస్ అథెంటికేషన్ త్వరగా పూర్తిచేయాలని పెన్షన్లలో అర్హులు, అనర్హుల జాబితా రిజిస్టర్లు తప్పక నిర్వహించాలని, ఎంపీడీవో లాగిన్ లో ఉన్న పెండింగ్ వాటికి అప్రూవల్ ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించి అన్నింటికి మరుగుదొడ్లు పూర్తి చేయాలని అలాగే కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు కూడా మరుగుదొడ్లు మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీల దగ్గర ఉన్న వాటికి సామూహిక మరుగుదొడ్లు పూర్తి చేయాలని రానున్న వర్షాల దృష్ట డ్రైనేజ్, ఇంకుడు గుంతలు పూర్తి చేయాలని రాబోవు వన మహోత్సవం సందర్భంగా చెట్లు నాటడానికి స్థలాలను గుర్తించి గుంతలు తీయించాలని, పండ్ల తోటలు మునగ తోటలు పెంచు లబ్ధిదారులను గుర్తించి వారికి ఉపాధి హామీ కింద లబ్ధి చేకూరేలా చేయాలని ఉపాధి హామీ మెటీరియల్ ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను పూర్తి అయిన పనులకు చెల్లింపులు చేసి నిధులు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పి డి సన్యాసయ్య, జడ్పి సి ఇ ఓ శిరీష, డీపీఓ యాదగిరి, అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ డబ్ల్యూ ఎఫ్ తోనే ఆర్టీసి కార్మికులకు న్యాయం

### సూర్యాపేట డిపో విస్తృత స్థాయి సమావేశంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ లో పలువురు కార్మికుల చేరిక

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :11 (అన్వేషనేత్రం)**

:కార్మికుల వారధి –పోరాటాల సారథి స్టాఫ్ ఌ వర్కర్స్ ఫెడరేషన్ ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆర్టీసీ పట్ల,, కార్మికుల సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో,సమస్యల పరిస్కారం కోసం ముందుకు వెళుతున్న సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ దేనని స్టాఫ్ ఌ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షా,కార్యదర్శులు కందుల నరసింహ, బత్తుల సుధాకర్ అన్నారు

స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన డిపో విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంస్థ రక్షణ కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టమైన అవగాహనతో ముందుకు వెళుతుందని కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నామని నీతి నిజాయితీ గల సంఘానికి కార్మికులు మద్దతుగా నిలవాలని వారు పిలుపునిచ్చారు

ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎస్ డబ్ల్యూ ఎఫ్ కృషి చేస్తు అనేక సదస్సులు నిర్వహించి ప్రభుత్వానికి,యాజమాన్యానికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోర్టు దాక వెల్లిన సంఘం తమదేనని అన్నారు,, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పర్యటన చేసి కార్మికులకు వచ్చే లాభనష్టాలను అధ్యయనం చేసి విలీన బుక్లెట్ ని ముద్రించామని ప్రతి కార్మికులు ఈ బుక్లెట్ ని చదివి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు,, ఆర్టీసీలోని కొన్ని క సంఘాలు గుడ్డిగా విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నాయని కార్మికులకు జరిగే లాభనష్టాలను అధ్యయనం చేయకుండా ఉంటేవిలీనం కంటే వున్న సమస్యలు పరిష్కరించకుండా వెళ్తుండడం విడ్డూరమని అన్నారు..

గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు యూనియన్ లేవని నిషేధించిన సందర్భంగా ఏ ఒక్క యూనియన్ కార్మికుల కష్టాలను పట్టించుకోకుండా ఈ ప్రభుత్వ హయాంలో జరిగిన సమ్మె సందర్భంగా జరిగిన చర్చల్లో భాగంగా యూనియన్లను పునరుద్ధరిస్తామని ఎన్నికల నిర్వహిస్తున్నామని చెప్పిన సందర్భంలో ముందుకు వస్తున్నాయని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ ని అడ్డం పెట్టుకొని గుర్తింపు లోకి రావాలని చూస్తున్నాయని అన్నారు,, పదేళ్లపాటు గుర్తింపులో ఉన్న సంఘాలు కార్మికులను తీవ్రమైన అన్యాయం చేశాయని రెండు పీఆర్సీలను ఎగ్గొట్టాయని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఎన్నికల్లోకి వస్తారని కార్మికులు అంటున్నారని అన్నారు కార్మిక శ్రేయస్సు కోసం కార్మికుల హక్కుల రక్షణ కోసం సంస్థ పరిరక్షణ కోసం మొదటి నుండి కృషి



చేస్తున్నది ఎస్ డబ్ల్యూ ఎఫ్ అని కార్మికులందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వివిధ సంఘాల నుండి పలువురు కార్మికులు ఎస్ డబ్ల్యూ ఫ్ లో చేరినారు,, చేరిన వారిలో కార్మిక నాయకులు నాగరాజు,, లింగయ్య,, వెంకన్న తదితరులు ఉన్నారు ఈ సమావేశంలో రీజియన్ సహాయ కార్యదర్శి శ్యాం సుందర్, రీజియన్ ఉపాధ్యక్షులు గుండు రమేష్, కోదాడ డిపో కార్యదర్శి సోమయ్య,డిపో అధ్యక్ష, కార్యదర్శులు రవి, లక్ష్మయ్య, మహిళ కన్వీనర్ యాకమ్మ,ఎలేంద్ర, డిపో కోశాధికారి వేల్పుల వెంకన్న,ఎస్ ఎం రెడ్డి,మర్యాద వెంకన్న, శంకర్, వీరసోములు, వెంకన్న, అజయ్,ప్రవీణ్ కుమార్,శంకరయ్య,రంగు. వెంకన్న, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### ఏఐ సాంకేతికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలి

### సాంకేతిక పరిజ్ఞానంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలి

### శిక్షణలను సద్వినియోగం చేసుకుని పనిలో ప్రతిఫలింపజేయాలి

### ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా అందించాలి







**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :11 (అన్వేషనేత్రం):**

ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏఐ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు పరిమితంగా కాకుండా, అందులో నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింపజేయాలని అన్నారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాలకు సమయపాలనతో హాజరై, పూర్తి స్థాయిలో పాల్గొనాలని, నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, మాస్టర్ ట్రైనర్స్ వాసుదేవన్ నటరాజన్ దేవరాజ్, రాహుల్, జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి సంబంధిత అధికారులు,అన్నీ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం వచ్చినా దొరల పాలనే నడుస్తోంది


### జులై 5 న భువనగిరిలో జరిగే సభను విజయవంతం చేయాలి

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 11 (అన్వేషనేత్రం):**

: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, సూర్యాపేట లో ఇప్పటికీ దొరల పాలన కొనసాగుతోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ విమర్శించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి లక్షలాది మందికి చేరవేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ లో జరిగిన ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, సూర్యాపేటలో కూడా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. పేదలు మున్సిపాలిటీ అనుమతుల తో ఇళ్లు నిర్మించుకుని పదేళ్లకు పైగా నివసిస్తున్న వెంచర్ల లో అక్రమ పద్ధతుల్లో డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొందరు వ్యక్తులు అధికారిక పదవులు లేకపోయినా పాలనను తమ చుట్టూ తిప్పుకుంటూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేటలో పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు దొరల ఆధిపత్యానికి బలి కావద్దని పిలుపునిచ్చారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ వ్యవస్థలు సామాన్య ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాలని, కొందరి ప్రయోజనాల కోసం కాకుండా ఉండాలని సూచించారు. ఇటీవల వజ్ర హోమ్స్, వీవీఎన్ ఎన్క్లేవ్ ప్రాంతాల్లో చట్టబద్ధంగా మున్సిపాలిటీకి ఇవ్వాల్సిన పార్కు స్థలాలను అక్రమ పద్ధతుల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో అక్కడ నివసిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై సూర్యాపేట మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో జరిగే అక్రమాలకు సంబంధిత అధికారులు కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. పేదల ఇళ్లను కాపాడేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, సోషల్ మీడియా ద్వారా ప్రజలు చూపిన స్పందన రాష్ట్రంలో మెజారిటీ వర్గాల ఐక్యతకు సంకేతమని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. జూలై 5న భువనగిరిలో నిర్వహించే సభను విజయవంతం చేసి సామాన్యులకు రాజకీయ అధికారం దక్కేలా కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి పోరాడుతామని నాయకులు స్పష్టం చేశారు. “మన ఓటు మనమే వేసుకుని అధికారాన్ని సాధించాలి. అగ్రకుల ఆధిపత్యం, దురహంకారం, కబ్జాకోర తత్వానికి ముగింపు పలకాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు బొల్లే సైదులు, మహిళ అధ్యక్షురాలు కొన్నే మంజుల గౌడ్,కుంభం వెంకన్న యాదవ్, వల్లాల సైదులు యాదవ్,నేలచర్ల మధు ప్రజాపతి,కోల కరుణాకర్,లింగాల సైదులు, సురేష్,బొమ్మగాని సైదులు,వజ్రె కవిత, గుంటూరు విజయ్, సుమన్,తదితరులు పాల్గొన్నారు.





పెండ్లిపాకుల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన రైతులకి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు..

కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకుల రిజర్వాయర్లో 23.30 గుంటల భూమి కోల్పోయిన రైతులకు 2,09,23,075 రూపాయల చెక్కులను అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు..





ఈరోజు అనగా 11/06/2026 రోజున తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ కవిత రాజు దంపతుల కూతురు రిస్మిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిరంజీవి రిస్మిత ను ఆశీర్వదించిన పెద్దలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట నకిరకంటి వెంకన్న గారు, జలీల్ గారు యాకయ్య మరియు సాంబయ్య తదితరులు చిరంజీవిని ఆశీర్వదించడం జరిగింది.

## ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల ముఠా అరెస్ట్

### రూ.7.71 లక్షల నగదు, మూడు బైక్‌లు స్వాధీనం

### 12 కేసులు ఛేదించిన నల్లగొండ జిల్లా పోలీసులు





**నల్లగొండ, జూన్ 10 (అన్వేషనేత్రం):**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, ఆయిల్, అల్యూమినియం వైర్లను దొంగిలిస్తూ రైతులకు, విద్యుత్ వ్యవస్థకు నష్టం కలిగిస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నాయకుడు హమీద్ హుస్సేన్‌తో పాటు మరో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7.71 లక్షల నగదు, మూడు ద్విచక్ర వాహనాలు, కట్టర్లు, పానాలు, హ్యాండ్ గ్లౌజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణి స్టీల్ లిమిటెడ్ సంస్థలో ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయిల్స్, ఇతర విద్యుత్ పరికరాల దొంగతనంపై నమోదైన కేసు దర్యాప్తులో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈ క్రమంలో బుధవారం నార్కట్‌పల్లి శివారులో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మూడు బైక్‌లపై వెళ్తున్న ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులు నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, ఆయిల్, అల్యూమినియం వైర్లు దొంగిలించినట్లు అంగీకరించారు. నార్కట్‌పల్లి, మాడ్గులపల్లి, చిట్యాల, వేములపల్లి, వాడపల్లి, పోచంపల్లి, యాదగిరిగుట్ట, రామన్నపేట, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 12 కేసులను పోలీసులు ఛేదించారు. మూసివేసిన పరిశ్రమలు, గ్రామాలకు దూరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. దొంగిలించిన వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించి వచ్చిన డబ్బును పరస్పరం పంచుకునేవారని పోలీసులు తెలిపారు. కేసును సమర్థంగా ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్‌ఐలు సతీష్ వర్మ, విష్ణుమూర్తి తదితర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ: కవిత

**నల్లగొండ, జూన్ 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి )**

రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి వ్యవసాయ రంగాన్ని లాభదాయకంగా మార్చేందుకు తెలంగాణ రక్షణ సేన సమగ్ర కార్యాచరణ చేపడుతుందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. నల్గొండలో నిర్వహించిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని రైతుల సమస్యలు, పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కవిత సూచించారు. రైతులకు సమయానికి రైతు భరోసా, కౌలు రైతులకు గుర్తింపు, రైతు కూలీలకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెట్ అవకాశాల విస్తరణ ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు అవసరమని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి, నిమ్మ, పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు సాగునీరు, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా సమావేశంలో పది కీలక తీర్మానాలను ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల రైతు సంఘాలతో కలిసి భవిష్యత్తులో ఉమ్మడి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. సమావేశం అనంతరం స్థానిక రైతులతో కలిసి వారి సమస్యలను తెలుసుకుని, బత్తాయి తోటలను సందర్శించిన కవిత రైతులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.



# మేయర్ లక్ష్యాలకు అనుగుణంగా నగరాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### పారిశుధ్యం, తాగునీరు, పన్ను వసూళ్లు, వర్షాకాల సన్నద్ధతపై అధికారులకు కమిషనర్ దిశానిర్దేశం"

**నల్లగొండ, జూన్ 11 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్లగొండ నగరాన్ని పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు నాణ్యమైన పౌరసేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర ఆదేశించారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా నగరాభివృద్ధి, ప్రజాసేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన శాఖల వారీ సమీక్ష సమావేశంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు, టౌన్ ప్లానింగ్, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, వర్షాకాల సన్నద్ధత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

**పారిశుధ్యానికి ప్రాధాన్యం**

నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటికీ చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు తడి, పొడి, ప్రమాదకర, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే నాలుగు రకాల వ్యర్థాల విభజన విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించడం, ఆయిల్ బాల్స్ వినియోగించడం, నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం ఉండకూడదునగరంలోని అన్ని కాలనీలు, డివిజన్లలో షెడ్యూల్ ప్రకారం రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా జరిగేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మోటార్లు, పైపులైన్లు, లీకేజీలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

**అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**

ఇటీవలి బదిలీల కారణంగా జాప్యం జరిగిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు**



నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, ఇతర దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.

**పన్ను వసూళ్లు పెంచాలి**

ప్రతి డివిజన్‌లో పన్ను పరిధిలోకి రాని, తక్కువ అంచనా వేయబడిన ఆస్తులను గుర్తించి వాటిని పన్ను పరిధిలోకి తీసుకురావాలని వార్డు అధికారులను ఆదేశించారు. కొత్త ఇంటి నంబర్లు కేటాయించడం, అదనపు అంతస్తులను నమోదు చేయడం ద్వారా ఆదాయ వనరులను పెంచాలని సూచించారు.

**ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి**

ట్రేడ్ లైసెన్సుల జారీ, పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాల వివరాలను టౌన్ ప్లానింగ్ విభాగానికి అందించాలని ఆదేశించారు.

**వర్షాకాల సన్నద్ధతకు చర్యలు**

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారే భవనాల విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సెల్లార్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానెల్లు, డీజీ సెట్లు, ఇతర విద్యుత్ పరికరాలను పరిశీలించి వర్షపు నీరు చేరే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రదేశాలు, ప్రధాన నాలాలు, డ్రైన్లను ముందుగానే గుర్తించి డీసిల్టింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నగరాభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్యం, పౌరసేవల మెరుగుదలకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్‌కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటరీ విభాగం సిబ్బంది, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 100వ మెదడు కణితి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన ఐకాన్ హాస్పిటల్ వైద్య బృందం.

**నల్లగొండ, జూన్ 11 (అన్వేషనేత్రం ప్రతినిధి):**



నల్గొండ వైద్యరంగంలో ఐకాన్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని నమోదు చేసింది. మెదడు కణితుల చికిత్సలో విశేష నైపుణ్యం కనబరిచిన ఈ ఆస్పత్రి ఇప్పటివరకు 100 మెదడు కణితుల శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసింది. చికిత్స పొందిన రోగులంతా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ కావడం విశేషం. గతంలో మెదడు కణితి నిర్ధారణైన రోగులు చికిత్స కోసం హైదరాబాద్ వంటి మహానగరాలను ఆశ్రయించాల్సి వచ్చేది. భారీ వైద్య ఖర్చులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాల్సిన పరిస్థితులు అనేక కుటుంబాలను ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురిచేసేవి. ఈ పరిస్థితులకు చెక్ పెడుతూ ఐకాన్ హాస్పిటల్ నల్గొండలోనే అత్యాధునిక న్యూరో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పూర్తి చేసిన 100 కేసుల్లో సాధారణ శస్త్రచికిత్సలతో పాటు అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న మెదడు కణితుల కేసులు కూడా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మహానగరాల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్సలను తక్కువ వ్యయంతో అందించడం ద్వారా జిల్లావాసులకు భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నాయి. ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం సమిష్టి కృషి ఈ విజయానికి కారణమని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. ప్రొఫెసర్ రాజేష్, డాక్టర్ శశాంక్ కోడె, డాక్టర్ సాయి మౌనిక చెరుకూరు, డాక్టర్ సాయి లావణ్య కడిమి నేతృత్వంలోని న్యూరో సర్జరీ, క్రిటికల్ కేర్ బృందం సేవలను ప్రశంసించింది. ప్రతి విజయవంతమైన శస్త్రచికిత్స వెనుక ఒక కుటుంబానికి కొత్త ఆశ దాగి ఉందని ఆస్పత్రి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ 100 శస్త్రచికిత్సలు కేవలం సంఖ్య మాత్రమే కాకుండా వంద కుటుంబాలకు పునర్జీవం ప్రసాదించిన విజయగాథగా నిలిచాయని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచిన రోగులు, వారి కుటుంబ సభ్యులు, జిల్లావాసులకు ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో మరింత అధునాతన న్యూరో సర్జరీ, మెదడు-వెన్నుపాము చికిత్సలు, అత్యవసర వైద్య సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. "మహానగరాలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక వైద్యం ఇప్పుడు నల్గొండ ప్రజలకు సొంత జిల్లాలోనే అందుబాటులో ఉంది. అదే ఐకాన్ హాస్పిటల్ లక్ష్యం" అని యాజమాన్యం పేర్కొంది.



రేపు అనగా తేది 12-06-2026 (శుక్రవారం) నాడు ఉదయం 09:00 గంటలకు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొంటారు..

నోట్ :- లబ్ధిదారుల యొక్క వివరాలు మీ మండల పార్టీ అధ్యక్షుల వద్ద కలవు, కావున లబ్ధిదారులను తీసుకుని సకాలంలో హాజరుకాగలరు..

ఇట్లు
వీరన్న యువసేన అధ్యక్షులు
మాదాసు నరసింహ

## నల్గొండ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దోసపాటి సత్యనారాయణ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



### బౌలర్లు అలసిపోకపోవడంతోనే

# ఫాలో ఆన్ ఆడించాం

తమ బౌలర్లు అలసిపోకపోవడంతోనే అఫ్ఘానిస్థాన్‌ను ఫాలో ఆన్ ఆడించామని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ప్రస్తుతం భారత టెస్ట్ టీమ్ సంధి దశలో ఉందని, పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ విభాగంలో మార్పులు ఉంటాయని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్ఘాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన గిల్.. ఇది సంపూర్ణ విజయమని తెలిపాడు. 'ఇది ఒక సంపూర్ణమైన విజయం. మూడు విభాగాల్లో రాణించాం. అందుకే ఈ విజయం చాలా సంతోషాన్నిచ్చింది. వాతావరణం చాలా వేడిగా ఉంది. లంచ్‌కు ముందు లేదా మొదటి డ్రింక్స్ విరామం తర్వాతే వారిని ఆలౌట్ చేస్తే.. మా బౌలర్లు అలసిపోకుండా ఉన్నారో లేదో చూసి ఫాలో-ఆన్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఒకవేళ అలా కాకపోతే.. మేం ఒక రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేసి.. చివర్లో అఫ్ఘాన్‌కు బ్యాటింగ్ అప్పగించాలని అనుకున్నాం. కానీ మాకు వేగంగా వికెట్లు దక్కాయి. దాంతో మ్యాచ్‌పై పట్టు సాధించాం. అలాగే మా ఫాస్ట్ బౌలర్లు బౌలింగ్ చేసిన తీరు కూడా అద్భుతం. మేం ఫాలో-ఆన్ ఇచ్చినప్పుడు సిరాజ్ కీలకమైన వికెట్ అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ప్రసిద్ధ్ మూడు ముఖ్యమైన వికెట్లు తీశాడు.మానవ్ సుతార్, వాషింగ్టన్, కుల్దీప్‌ల నైపుణ్యం, నాణ్యతపై మాకు ఎలాంటి సందేహం లేదు. కానీ ఎక్కువ ఓవర్లు వేయించి వారికి తగి అనుభవం దక్కేలా చూశాం. ఇలాంటి పిచ్‌లపై బ్యాటర్లను ఎలా బోల్తా కొట్టించాలి, పేస్‌ను ఎలా మారుస్తూ ఉండాలి, వేర్వేరు ఏరియాల్లో బ్యాటర్లను ఎలా పరీక్షించాలి అనే విషయాలను తెలుసుకోవడం ముఖ్యం.ఇది యువ జట్టు. ట్రాన్సిషన్ దశలో ఉంది. కాబట్టి జట్టులో మార్పులు ఉంటాయి. అయితే పరిస్థితులు, వేదికలతో సంబంధం లేకుండా ముందుగా బ్యాటింగ్ చేసినప్పుడు బోర్డుపై 350 పరుగులు ఉంచడానికి ప్రయత్నించాలి. ఎక్కడైనా సరే 20 వికెట్లు తీయగలరనే నమ్మకం మా బౌలింగ్ గ్రూప్‌పై ఉంది. జట్టులో మార్పులు జరుగుతున్నప్పుడు.. బ్యాటింగ్ గ్రూప్‌పై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. మేం అనుభవాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నాం. ఒక బ్యాటింగ్ గ్రూప్‌గా వేర్వేరు పరిస్థితుల్లో.. వేర్వేరు సందర్భాలలో ఏ విధమైన ఆట తీరు జట్టుకు ఉపయోగపడుతుందో తెలుసుకోవడానికి, బలమైన జట్టును నిర్మించడానికి మేం ప్రయత్నిస్తున్నాము. అలాగే స్కోర్‌బోర్డ్‌పై క్రమం తప్పకుండా 350-400 పరుగులు ఎలా ఉంచాలో చూస్తున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.








# టెస్ట్ క్రికెట్‌లో అనుభవం లేకపోవడంతోనే ఓటమి

టెస్ట్ క్రికెట్‌లో ఆడిన అనుభవం లేకపోవడంతోనే ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నామని అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ అన్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించిందని అభినందనలు తెలిపాడు. మానవ్ సుతార్ అద్భుతమైన బౌలింగ్‌కు చేతులెత్తేసామని, పిచ్ కూడా మారిందని, స్కోర్ బోర్డు ఒత్తిడి కూడా తమ పతనాన్ని శాసించిందని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్ఘాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హష్మతుల్లా..ఓడినా సానుకూల అంశాలు ఉన్నాయని చెప్పాడు.'భారత్‌కు నా అభినందనలు. ఇది మాకు ఒక కఠినమైన రోజు. కఠినమైన మ్యాచ్. మ్యాచ్ ఆరంభం నుంచే మేం వెనుకపడ్డాం. మా బౌలింగ్‌లో క్రమశిక్షణ లేదు. ఆరంభం నుంచే భారత్ ఆధిపత్యం చెలాయించింది. నిజం చెప్పాలంటే.. మాకు ఈ ఫార్మాట్‌లో అంతగా అనుభవం లేదు. ఈ మ్యాచ్ నుంచి మేం చాలా నేర్చుకున్నాం.ఎందుకంటే మాకు ఈ ఫార్మాట్ ఆడేందుకు తగినన్ని అవకాశాలు లభించవు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA





# గీతూమోహన్ దాస్‌కు టాక్సిస్ బృందం విషెస్

యశ్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్' ..ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం దర్శకురాలి పుట్టినరోజు సందర్భంగా షూటింగ్‌లో గీతూకు సంబంధించిన బీటీఎస్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. 'గుండెకు హత్తుకునేలా ఉన్న ప్రతి దృశ్యం వెనుక, మాటల కంటే మౌనమే ఎక్కువగా మాట్లాడిన ప్రతి క్షణం వెనుక.. ఆమె ఉంది' అని పేర్కొన్నారు. కియారా అద్వానీ, నయనతార కథానాయికలు.



# అభిమానులతో కలసి పెద్దిని వీక్షించిన రామ్‌చరణ్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన నటించిన 'పెద్ది' చిత్రాన్ని ఆదివారం రాత్రి చిత్రబృందం, అభిమానులతో కలిసి వీక్షించారు. సినిమాకు వస్తున్న స్పందన, పలు సన్నివేశాలకు ప్రేక్షకులు కనెక్ట్ అయిన తీరును గమనించిన ఆయన ఒకింత భావోద్వేగానికి లోనై కంట తడిపెట్టుకున్నారు. కొన్ని సన్నివేశాలకు ఆడియన్స్ రియాక్ట్ అయిన తీరు చూసి ఆనందించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వెంకట సతీశ్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.236 కోట్లు కలెక్ట్ చేసింది. మొదటి మూడు రోజులు థియేటర్ల దగ్గర అభిమానులు హవా కొనసాగగా, వీకెండ్ నుంచి ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. మరో పక్క జాన్వీకపూర్ పోషించిన పాత్రపై ట్రోలింగ్ జరగగా దర్శకుడు క్షమాపణ చెప్పి అభ్యంతరకర సన్నివేశాలను తొలగిస్తామని తెలిపారు.

# హీరోయిన్లను గ్రామరస్‌గా చూపడం అలవాటే

## జాన్వీకపూర్ పై ట్రోల్స్‌కు స్పందించిన నిత్యామీనన్

'పెద్ది' సినిమా విడుదలైన తర్వాత జాన్వీ కపూర్ పాత్ర చుట్టూ నెలకొన్న వివాదం ఇంకా చర్చనీయాంశం గానే కొనసాగుతోంది. సినిమాలో హీరోయిన్‌ను మరింత గ్లామరస్‌గా చూపించారంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతో ఈ అంశం పెద్ద చర్చకు దారి తీసింది. పలువురు నెటిజన్లు, సినీ ప్రముఖులు దర్శకులను ప్రశ్నిస్తుండగా, మరికొందరు జాన్వీ కపూర్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ వివాదంలో ఇప్పటికే నటీమణులు ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి సహా పలువురు హీరోయిన్లు స్పందించి, హీరోయిన్‌లను విమర్శించడం కంటే దర్శకులను ప్రశ్నించాలని అభిప్రాయపడ్డారు.తాజాగా ఈ అంశంపై నటి నిత్యా మీనన్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. హీరోయిన్‌లను కేవలం గ్లామర్ కోణంలో చూపించడం ఒక్క తెలుగు సినీ పరిశ్రమకే పరిమితం కాదని, దాదాపు అన్ని చిత్ర పరిశ్రమల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఆమె అన్నారు. హీరోయిన్‌లను గ్లామర్ డాల్స్‌లా చూపించడం టాలీవుడ్‌లోనే ఎక్కువగా జరుగుతుందనడం సరైన అభిప్రాయం కాదు. ప్రతి ఇండస్ట్రీలోనూ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రేక్షకులను ఆకర్షించడానికి గ్లామర్ అవసరమనే భావనతో కొంతమంది దర్శకులు, నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. సినిమాలు మరింత కమర్షియల్ అవుతున్న కొద్దీ కొన్ని సందర్భాల్లో హద్దులు దాటే పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిత్యా మీనన్ పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో కేవలం దర్శకులనే తప్పుబట్టడం సరైంది కాదని కూడా ఆమె అభిప్రాయపడ్డారు. కొంతమంది హీరోయిన్లు గ్లామర్ పాత్రలను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434